RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 131 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 8 మార్చి 2025 | వెల : 4/-

# మోదీ జీ.. ఇదెక్కడి న్యాయం?

- ఉచిత పథకాలపై దేశ వ్యాప్త చర్చ జరగాలి
- మిగిలిన 5000 కోట్ల రూపాయలలోనే అభివృద్ధి, సంక్షేమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- మౌలిక వసతుల ప్రాజెక్టులపై కనీసం 500 కోట్ల రూపాయలు కూడా మేము ఖర్చు పెట్టలేకపోతున్నాం.
- 1971 నాటి జనాభా లెక్కల ఆధారంగా డీ లిమిటేషన్ జరగాలి



**ఢిల్లీ**

ఉచిత పథకాలకు సంబంధించి దేశ వ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఇండియా టుడే కాంక్లెవ్ లో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఉచిత పథకాలపై దేశ వ్యాప్త చర్చ జరగాలన్నారు. ఇక పెట్టుబడులన్నీ ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ రాష్ట్రానికి తరలించుకుపోతున్నారన్న సీఎం రేవంత్.. ఇదెక్కడి న్యాయం? అని ప్రశ్నించారు. 'నెలకు 18 వేల కోట్ల రూపాయల ఆదాయం తెలంగాణకు వస్తే...అందులో 13 వేల కోట్ల రూపాయలు జీతాలు అప్పుల చెల్లింపులకే పోతుంది. మిగిలిన 5000 కోట్ల రూపాయలలోనే అభివృద్ధి, సంక్షేమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మౌలిక వసతుల ప్రాజెక్టులపై కనీసం 500 కోట్ల రూపాయలు కూడా మేము ఖర్చు పెట్టలేకపోతున్నాం. 1971 నాటి జనాభా లెక్కల ఆధారంగా డీ లిమిటేషన్ జరగాలి. డిలిమిటేషన్ పై చర్చ జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. హిందీని బలవంతంగా రుద్దడాన్ని మేము వ్యతిరేకిస్తాం. హైదరాబాదులో ఒలింపిక్ క్రీడలు నిర్వహించడానికి అవసరమైన మౌలిక వసతులున్నాయి' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.



# అర్హులైన వారికి రేషన్ కార్డులు

- ఇందిరమ్మ ఇళ్లపై అదిరిపోయే అప్డేట్..
- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యింది
- ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుంది


**ఖమ్మం**

అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఇవాళ(శుక్రవారం) మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని- మిగతా3లో

## డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు



- ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ
- డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- ఇప్పటికే బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని ఆయా రాష్ట్రాలకు పిలుపు
- ఈ నెల 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్‌లకు కూడా ఆహ్వానం




# భారీగా ఐపీఎస్‌ల బదిలీ

- తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌లు బదిలీ
- బదిలీ అయినవారిలో అడిషనల్ డీజీ, ఐజీపీ, డీఐజీలు
- 14 మంది ఎస్పీలకు స్థానచలనం
- ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థానచలనం

**హైదరాబాద్**

తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. బదిలీ అయిన అధికారుల్లో అడిషనల్ డీజీతో పాటు ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు. మిగిలిన 14 మంది ఎస్పీలకు స్థాన చలనం కలిగింది. ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూ శర్మ కరీంనగర్ సీపీగా గౌస్ అలం ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్ సూర్యాపేట ఎస్పీగా కె.నరసింహ హైదరాబాద్ - మిగతా3లో

# కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీలు ఎవరు?

- స్థానాలు 'నాలుగు' రేసులో 16 మంది
- ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎవరు అనే దానిపై కాంగ్రెస్ పార్టీ నేతలలో సస్పెన్స్
- రేపు ఢిల్లీకి కాంగ్రెస్ పెద్దలు
- పార్టీలో కీలక పదవులు కూడా ఖరారు చేసే అవకాశం
- అన్ని పదవులు భర్తీ చేసి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయం



**హైదరాబాద్**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ఆదివారం(మార్చి 9న) తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పెద్దలతో తెలంగాణ కాంగ్రెస్ నేతల భేటీ కానున్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎవరు అనే సస్పెన్స్ కాంగ్రెస్ పార్టీ నేతలు నెలకొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.. ఆదివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. అదే రోజున ఏఐసీసీ పెద్దలతో తెలంగాణ కాంగ్రెస్ నేతల భేటీ కానున్నారు. ఇక, తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను అధిష్ఠానం ఖరారు చేయనుంది. కాంగ్రెస్ నేతల భేటీ సందర్భంగానే మంత్రి వర్గ విస్తరణ, పార్టీలో కీలక పదవులు కూడా ఖరారు చేసే అవకాశం ఉంది. - మిగతా3లో



## ఒడిశా అసెంబ్లీలో రచ్చ

- బీజు పట్నాయక్‌కు అగౌరవంపై బీజేడీ ఆగ్రహం
- బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన
- అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపణ

# రేవంత్ మాస్టర్ ప్లాన్

- కేంద్రమంత్రులకు భట్టి ఫోన్
- కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం
- ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.
- అలాగేకేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది



**హైదరాబాద్**

ప్రజాభవన్‌లో రేపు (శనివారం) ఆల్ పార్టీ ఎంపీల సమావేశం జరుగనుంది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగేకేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. ఆల్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిన్న(గురువారం) జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఆల్ పార్టీ సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి - మిగతా3లో

# ఒడిశా అసెంబ్లీలో రచ్చ..

**భువనేశ్వర్:** ఒడిశాలో రెండో దశ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గందరగోళంతో ప్రారంభమయ్యాయి. మాజీ సీఎం బీజు పట్నాయక్ పట్ల అగౌరవం, మహిళల భద్రత అంశాలపై ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. బీజేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పీకర్ వెల్‌లోకి దూసుకొచ్చేందుకు ప్రయత్నించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 1993 నుంచి మార్చి 5న మాజీ సీఎం బీజు పట్నాయక్ జయంతిని పంచాయతీ రాజ్ దివస్‌గా ఒడిశాలో నిర్వహిస్తున్నారు. ఆ రోజును అధికారిక సెలవుగా పాటించేవారు. కాగా, సీఎం మోహన్ చరణ్ మాఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దీనిని మార్చింది. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఏప్రిల్ 24న పంచాయతీ రాజ్ దివస్ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే మార్చి 5న సెలవును కూడా రద్దు చేసింది. ఈ మేరకు ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది. ఈ నేపథ్యంలో బీజు పట్నాయక్‌ను అగౌరపర్చడంపై బీజేడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆ పార్టీ ఎమ్మెల్యేలు సభలో డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శించి నిరసన చేపట్టారు. మరోవైపు బీజేడీ ఎమ్మెల్యే అధిరాజ్ పాణిగ్రాహి, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే తారాప్రసాద్ బహినిపతి స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. మైక్ లాక్కొనేందుకు ప్రయత్నించారు. దీంతో సభలో గందరగోళం చెలరేగడంతో రెండుసార్లు వాయిదా



పడింది. అనంతరం బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వారు నిరసన చేపట్టారు.

# డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు

**న్యూఢిల్లీ :** లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది.

వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనుంది. అలాంటి వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఏంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నైలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు.

లోక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య



గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విధితమే.

డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా... ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

ఇంకోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

# ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిలిపివేతకు సుప్రీంకోర్టు 'నో'

**న్యూఢిల్లీ:** దేశంలోనే అది పెద్ద మురికివాడల పునరావాస కార్యక్రమంగా చేపడుతున్న ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు శుక్రవారంనాడు నిరాకరించింది. అదానీ గ్రూప్‌నకు అనుకూలంగా మంబై హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని తోసిపుచ్చడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పునరావృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇవ్వాలని యూఏఈకి చెందిన సీలింక్ టెక్నాలజీస్ కార్పొరేషన్ ఈ పిటిషన్ వేసింది. తాము గతంలో వేసిన బిడ్‌ను తోసిపుచ్చి అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు ధారావా ప్రాజెక్టు ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ సవాలు చేసింది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ప్రాజెక్టులో రైల్వే లైన్‌కు చేర్చి డవలప్ చేయాలని ముంబై హైకోర్టు ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్ధించింది. కొన్ని రైల్వే క్వార్టర్స్ కూల్చివేతతో సహా ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఇప్పటికే మొదలయ్యాయని పేర్కొంటూ స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వం, అదానీ ప్రాపర్టీస్ వివరణ కోరుతూ నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ మే 25వ తేదీకి వాయిదా వేసింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.7,200 కోట్లకు బిడ్ వేసిన సీలింగ్ టెక్నాలజీస్ మరో 20 పర్సంట్ పెంచేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు సుప్రీంకోర్టుకు విచారణ సందర్భంగా వివరించింది. దీంతో రివైస్ట్ బిడ్‌తో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలని ధర్మాసనం సీలింగ్ టెక్నాలజీస్‌ను



ఆదేశించింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం సీలింగ్ టెక్నాలజీస్ 2019లో బిడ్ వేసింది. దానిని మహారాష్ట్ర ప్రభుత్వం కేనిల్స్ చేసి, 2022లో ఫ్రెష్ టెండర్ జారీ చేసింది. అంతిమంగా అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించింది. ఈ నిర్ణయాన్ని ముంబై హైకోర్టు 2024లో సమర్ధించింది. దీనిపై సీలింక్ టెక్నాలజీస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కాగా, సీలింక్ బిడ్‌ను తోసిపుచ్చి ఫ్రెష్ టెండర్ జారీ చేయడం, అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించడాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సమర్ధించుకుంది. 2019-2022 మధ్య ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని, కోవిడ్ మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కరెన్సీ ఆటుపోట్లు, వడ్డీరేట్లు పెరగడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయని చెబుతోంది.

## ఆ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు..!

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం ఆయన పేరును ఓ యూనివర్సిటీకి పెట్టారు. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని ఆ రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ విషయాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా అసెంబ్లీలో శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2024 డిసెంబర్ 26న తుది శ్వాస విడిచారు. ఆయన మరణం తర్వాత దేశంలో ఒక యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడం ఇదే తొలిసారి. బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీని 2017లో స్థాపించారు. 2024లో తన 92వ ఏట కన్ను మూసిన మన్మోహన్ సింగ్‌ను ఆధునిక ఆర్థిక సంస్కరణల రూపకర్తగా కీర్తిని సంపాదించారు. భారతదేశానికి ఆయన 13వ ప్రధానిగా పనిచేశారు. ఆయన 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా కొనసాగారు.



## ఆర్టీసీ బస్సు-లారీ ఢీ.. ఐదుగురు మృతి



**తిరుత్తణి:** తమిళనాడులోని తిరుత్తణి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారు. 8 మంది పరిస్థితి విషమంగా ఉంది. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేనేమీ ఆ మాజీ సీఎం మాదిరి కాను మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండేల మధ్య 'వర్గపోరు'కు దాదాపు ఫుల్ స్టాప్ పడినట్లే కనబడుతోంది. ఇటీవల ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ.. తనను తేలిగ్గా తీసుకోవద్దని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చిన విషయాన్ని మర్చిపోవద్దనే విషయాన్ని మరిచిపోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ విషయం ఎవరికి అర్థం కావాలో వారికి అర్ధమైతే బాగుంటుందనే కూడా ఏక్ నాథ్ షిండ్ చెప్పుకొచ్చారు. తాను సీఎం ఉండగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఫడ్నవీస్ ఆపేసారనే ఆరోపణల నేపథ్యంలో ఏక్ నాథ్ షిండే కాస్త ఘాటుగా స్పందించారు. అయితే దీనికి ఫడ్నవీస్ ఇంచుమించు తెరదించినట్లే కనబుడుతున్నారు. తనకెందుకు వచ్చిన గొడవో ఏమిటో అనుకున్నారో కానీ శంకుస్థాపనుల, ఆరంభించిన ఏ ప్రాజెక్టును ఆపడం లేదన్నారు ఫడ్నవీస్. గవర్నర్ కు ధన్యవాదాలు తీర్మానంలో భాగంగా మహారాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడిన ఫడ్నవీస్.. ' నేనేమీ మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రేను కాను. తలపెట్టిన ప్రాజెక్టులను ఆపిన ఘనత ఉద్ధవ్ ది. నేను అటువంటి సీఎం ను కాను అన్ని ప్రాజెక్టులు పట్టాలెక్కుతాయి. ఇందులో ఎటువంటి సందేహం లేదు. షిండే హయాంలో ఉండగా కొన్ని ప్రాజెక్టులు చేపట్టాం. అది మేమంతా(షిండే, అజిత్ పవార్) కలిసి తీసుకున్న నిర్ణయం. ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మా అందరిపైనా ఉంది' అంటూ పేర్కొన్నారు.

**మాపై ప్రజలు పెద్ద బాధ్యత ఉంచారు**

గతేడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి భారీ సీట్లు ఇచ్చి అధికారాన్ని ఇచ్చారన్నారు. అందుచేతు ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళతామని, భవిష్యత్ తరాలకు మంచి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు ఫడ్నవీస్.

## రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసులో వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు అరెస్టు



భారత జట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు వినోద్ సెహ్వాగ్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టు రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసుకు సంబంధించి జరిగింది. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. వినోద్ సెహ్వాగ్ కోర్టుకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, ఆయన అక్కడ కనిపించలేదు. దీంతో కోర్టు అతన్ని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించింది. అరెస్టు అనంతరం, అతన్ని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు 2023లో నమోదైంది. ఢిల్లీకి చెందిన ఝల్తా ఫుడ్ అండ్ బెవరేజెస్, దాని ముగ్గురు డైరెక్టర్లు వినోద్ సెహ్వాగ్, విష్ణు మిట్టల్, సుధీర్ మల్హోత్రాపై బడ్డీకి చెందిన శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ న్యాయవాది వికాస్ సాగర్ మాట్లాడుతూ, జల్టా కంపెనీ తన కంపెనీకి రూ. 7 కోట్లు ఖరీదు చేసే కొంత సామగ్రిని సరఫరా చేయమని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఈ మొత్తాన్ని చెల్లించడానికి, జల్టా కంపెనీ జూన్ 2018లో ఫిర్యాదుదారు కంపెనీకి ఒక్కొక్కటి కోటి రూపాయల విలువైన 7 బ్యాంక్ చెక్కులను ఇచ్చింది. కానీ అవి బ్యాంకులో నిధుల కొరత కారణంగా, ఆ ఏడు చెక్కులు బౌన్స్ అయ్యాయి. ఈ విషయాన్ని నైనా ప్లాస్టిక్ కంపెనీ నిందితుడైన జల్టా కంపెనీకి తెలియజేసింది. రెండు నెలలు గడిచినా చెక్కులు క్లియర్ కాకపోవడంతో జల్టా కంపెనీకి వ్యతిరేకంగా లీగల్ నోటీసు జారీ చేసి, 15 రోజుల్లోపు డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే జల్టా కంపెనీ మాత్రం స్పందించలేదు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో వినోద్ సెహ్వాగ్ బెయిల్ పిటిషన్ మార్చి 10న విచారణకు రానుంది. ఈ కేసు పరిణామాలు వినోద్ సెహ్వాగ్ భవిష్యత్తుపై ప్రభావం చూపించవచ్చని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వినోద్ సెహ్వాగ్, అతని సహచరులపై న్యాయ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఈ కేసు క్రికెట్ ప్రపంచంలో కూడా చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే వీరేంద్ర సెహ్వాగ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రముఖ ఆటగాడిగా ఉన్నారు. వినోద్ సెహ్వాగ్ అరెస్టు గురించి తెలిసిన ఆయన కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. దీంతోపాటు కేసు పరిష్కారం కోసం తదుపరి చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం.

# నేడు కిస్మత్ పూర్,హిమాయత్ సాగర్, మణికొండ లలో విద్యుత్ సరఫరా నిలిపివేత..


**బండ్లగూడ/మణికొండ,మార్చి 07** కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏమల్లేష్ రాజ్ తెలిపారు.ఈ శిక్షణ పరిధిలోని విద్యపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సరస్వతీ విద్యాపీఠం,భవాని కాలనీ,శ్రీనివాసం ఎంక్లేవ్,ధాత్రి లేఅవుట్, ఆనంద నగర్,కృష్ణానగర్,శివాజీ యూత్ బిల్డింగ్,బండ్లగూడ జాగిర్,పోచమ్మ టెంపుల్,వికాస్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**హిమాయత్ సాగర్ లో..**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.పిఅండ్ టీ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పి అండ్ టీ కాలనీ,వై జంక్షన్,ఏబీసీ బ్లాక్,కీర్తి రిచ్మండ్ విల్లాస్, హయ్యర్ ఎంక్లేవ్,పోచమ్మ టెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**మణికొండ లో..**

ఇబ్రహీంబాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు అల్కాపూర్ రోడ్డు నెంబర్ ఒకటి నుండి 13 వరకు,బి ఆర్ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు బిఆర్ సి, సాయి చంద్ర కాలనీ,వినాయక్ నగర్ ఫేస్ -1,అంజలి గార్డెన్,ఎల్ఐసి కాలనీ,సంతోష్ నగర్ కాలనీ,న్యూ లక్ష్మీ నగర్ కాలనీ,అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22,25 వరకు,ఆర్ఆర్ విలేజ్ పాయింట్, తుల్జారాం విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు తుల్జారామ్ టెంపుల్బీ వెనకవైపు, అల్కాపూర్ రోడ్ నెంబర్ 23,25,26 నుండి 30,16, సెక్టర్ 4,పుప్పాల్ గూడ విద్యుత్ రీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఉప్పల్ కూడా గ్రామం, మారుతినగర్,దుర్గనగర్,రాఘవేంద్ర కాలనీ,గోల్డెన్ ఓరియన్, మానస అపార్ట్మెంట్,ఎల్ఐసి కాలనీ,అల్కాపూర్ రోడ్ నెంబర్ 8,మెస్కేప్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు మెస్కేప్ కన్స్ట్రక్షన్,ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13, క్వాలీ కుతీబ్ షా కాలనీ, పెంటయ్య నగర్ కాలనీ, స్కైలా అపార్ట్మెంట్, వినాయక్ నగర్ ఫేస్ -2,సెక్రటేరియట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు అల్కాపూర్ సెక్టర్ 2 ఏ, బి,సీఐ, సెక్రటేరియట్ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు సాయి గౌతమి కాలనీ,మాతృశ్రీ కాలనీ,అగ్రికల్చర్, లాలమ్మ గార్డెన్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు సెక్రటేరియట్ కాలనీ, లాలమ్మ గార్డెన్, బతుకమ్మ పార్క్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్లు వినియోగదారులను కోరారు.



# యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న కమలదళం

**హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీ స్పీడ్ పెంచబోతోంది. మూడు ఎమ్మెల్సీల్లో రెండింటిలో విజయం సాధించి మూడో స్థానంపై కూడా ప్రభావం చూపింది. ఇదే జోష్ కంటిన్యూ చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికారంలోకి రావాలని స్కెచ్ వేస్తోంది. అందులో భాగంగానే కొత్త నినాదాన్ని అందుకుంది. ఆ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నినదిస్తూ వచ్చిన బీజేపీ ఇప్పుడు ప్లాన్ బీని అమలు చేస్తోంది. సేవ్ తెలంగాణ – సపోర్ట్ బీజేపీ నినాదంతో ప్రజల ముందుకు వెళ్లేందుకు రంగం సిద్ధం చేస్తోంది. పదేళ్ల నుంచి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న సహాయం ప్రజలకు వివరించనున్నారు. ఇకపై వచ్చే ఎన్నికల అన్నింటిలో కూడా సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డి పోరాటం చేయడానికి రెడీ అయింది. అధికార పార్టీని కాదని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం అంటే చిన్న విషయం కాదని బీజేపీ భావన. అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ దిశగానే పార్టీ కార్యచరణ ఉండాలని బీజేపీ అధినాయకత్వం ఆలోచన. ఇప్పటి వరకు రాష్ట్ర అధ్యక్షుడిని నియమించలేదు. ప్రస్తుతానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు బీజేపీ భావజాలన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే వ్యక్తికి ఆ పగ్గాలు అప్పగించాలని కూడా చూస్తోంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, ఇక్కడ ప్రజలకు వ్యతిరేకంగా కాంగ్రెస, బీఆర్ఎస్ తీసుకుంటున్న నిర్ణయాలపై పోరాటం ఉద్ధృతం చేయబోతున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై క్షేత్రస్థాయి నుంచే పోరాటం చేయాలని డిసైడ్ అయ్యారు. ఇదే విషయాన్ని గురువారం ప్రెస్మీట్ పెట్టి మరీ కిషన్ రెడ్డి చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు చూపిన ఆదరణకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయాన్ని తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తున్నట్టు చెప్పిన ఆయన... బీజేపీని అధికారంలోకి తీసుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పదేళ్లుగా జరుగుతున్న పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉంటున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పాలకులే మారుతున్నారు తప్ప పాలన తీరు మారడం లేదని ఆయన విమర్శించారు. అందుకే ప్రజలకు కొత్త మార్గం చూపేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని అందుకే తమ పార్టీని కూడా ప్రజల్లోకి మరింత స్పీడ్‌గా తీసుకెళ్తామన్నారు. ముందుగా సంస్థాగతంగా పార్టీ పదవులు భర్తీ వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నామని వివరించారు. ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లలే నేతలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసినా తమను ఓడించలేకపోయారని గుర్తు చేశారు కిషన్ రెడ్డి. ఇది తమ బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఇకపై అసెంబ్లీలో, బయట ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వదిలి పెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు. పసలేని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలను ప్రజలు తిప్పికొట్టారని కిషన్ రెడ్డి అన్నారు. అందుకే ఇలాంటి ఆరోపణలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచించారు. అయినా మారకుండా అదే రిపీట్ చేస్తే ఇలాంటి ఫలితాలే పునరావృతమవుతాయని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకునేందుకు బీజేపీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎలా ఉంటుందో గురువారం ప్రెస్మీట్‌లో కిషన్ రెడ్డి చెప్పకనే చెప్పారు. త్వరలోనే అన్ని పదవులు భర్తీ చేసి రాష్ట్ర కేడర్‌లో నయా జోష్ నింపుతారమన్నారు. ఇకపై నేతలంతా ప్రజల్లో ఉండి ప్రభుత్వాని ప్రశ్నిస్తూ వచ్చే ఎన్నికల లక్ష్యంగా పని చేయాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.




# బాబుల్ రెడ్డినగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**

**రాజేంద్రనగర్,మార్చి07** మహిళల హక్కులు,సాధికారిత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో స్థానికులు సిద్దిరాల సంతోష్ సహకారంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సంత్కారం చేశారు. సిద్దారాల సంతోష్ కు క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొన్న మహిళలను సన్మానించడం మాకు గర్వకారణమన్నారు.మహిళల శక్తిని గుర్తించి,వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతేకాక క్లబ్ తరపున భవిష్యత్తులో మహిళా సాధికారతను పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన సిద్ధిరాల సంతోష్‌కు,క్లబ్ సభ్యులకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.మహిళాలు మాట్లాడుతూ..మా సేవను గుర్తించి ఈ సందర్భంగా సన్మానం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్,సంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్,మాజీ వార్డ్ మెంబర్ విజయలక్ష్మి, చెన్నమ్మ,చెన్నమ్మ,హేమలత,అనిత,లక్ష్మి,మాధవి,మహిళలు ఆర్పీలు ఆశవర్కర్లు,ఏఎన్ఏం తదితరులు పాల్గొన్నారు.



## భారీగా ఐపీఎస్‌ల బదిలీ

-**మొదటిపేజీ తరువాయి**

సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర సీఐడీ ఐజీగా ఎన్.శ్రీనివాసులు రామగుండం సీపీగా అంబర్ కిశోర్ ఝా నిజామాబాద్ సీపీగా సాయిచైతన్య సంగారెడ్డి ఎస్పీగా సంతోష్ పంకజ్ వరంగల్ సీపీగా సన్ ప్రీత్‌సింగ్ నార్కొటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్ భువనగిరి డీసీపీగా అక్షాన్స్ యాదవ్ సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్ కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర సీఐడీ ఐజీగా ఎన్. శ్రీనివాసులు నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య మంచిర్యాల డీసీపీగా భాస్కర్ పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్

## అర్హులైన వారికి రేషన్ కార్డులు

-**మొదటిపేజీ తరువాయి**



ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీలు ఎవరు?

-**మొదటిపేజీ తరువాయి**

అన్ని పదవులు భర్తీ చేసి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఎమ్మెల్సీ బరిలో ఓసీ కేటగిరి నుంచి వేం నరేందర్ రెడ్డి, పారిజాత నరసింహ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, కుమార్ రావు, కుసుమ కుమార్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. బీసీ కేటగిరి నుండి ఇరవత్రి అనిల్, కొనగాల మహేష్, జెర్పేటి జైపాల్, గాలి అనిల్ ఉన్నారు. ఎస్సీ కేటగిరి నుండి అద్దంకి దయాకర్, జ్ఞాన సుందర్, దొమ్మటి సాంబయ్య, రాచమల్ల సిద్దేశ్వర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఎస్టీ నుంచి బెల్లయ్య నాయక్ , బానోతు విజయాభాయి, రేఖా నాయక్ పేర్లను హైకమాండ్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా.. తెలంగాణ ఎమ్మెల్సీల నామినేషన్ల దాఖలుకు ఈ నెల 10 చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఇప్పటికే వడపోత ప్రక్రియ ప్రారంభించారు. పలువురి పేర్లను ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఈనెల 20న ఎమ్మెల్సీ ఎన్నికల జరుగుతున్న క్రమంలో ఖాళీ అయిన ఐదు స్థానాలలో నాలుగు కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశం ఉంది. ఇక, నాలుగు సీట్లలో ఒకటి సీపీఐకి ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

## కాంగ్రెస్ ఓటమికి కారణం ఎవరు...

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయంగా గట్టి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అధికార పార్టీని తోసిరాజని రెండింటిని బీజేపి తన్నుకుపోయింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ఇప్పుడు రాజకీయంగా ఇరకాటంలో పడిందనే చెప్పాలి. అధికార పార్టీ హోదాలో కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్సీ స్థానం గెలవకపోవడం రేవంత్ సర్కార్ కు పెద్ద దెబ్బగా కాంగ్రెస్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్వయాన సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలోకి దిగినా అనుకున్న ఫలితాలు రాలేదు. సిట్టింగ్ స్థానం కోల్పోవడమే కాకుండా అది తమ బద్ధ శత్రువైన బీజేపీ ఖాతాలో పడటం హస్తం నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. 15 నెలల అధికారంలో తాము అన్ని హమీలు నెరవేర్చుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తూ వచ్చింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని ప్రచారం చేసినా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. బీసీ నినాదంతో కాంగ్రెస్ లబ్ధి పొందాలని ప్రయత్నం చేసినా అది బూమ్ రాంగ్ అయింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిలుపుకున్న వైనానికి ఈ ఫలితాలు సాక్ష్యంగా ఉన్నాయి. ఉమ్మడి కరీంగనర్ - నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. హోరా హోరీ ఇద్దరి మధ్య విజయం దోబూచులాడినా, రెండో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపుతో బీజేపి ముందుకు పోగా, కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా బీజేపీ బలపర్చిన కొమరయ్య గెలుపొందారు. ఇలా ఉత్తర తెలంగాణలో కీలకమైన రెండు స్థానాలను బీజేపీ గెల్చుకోవడం కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలిందని చెప్పాలి. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రెండు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికల బరి నుండి తప్పుకుంది. దీంతో రెండు జాతీయ పార్టీలు గెలుపు కోసం తీవ్రంగా పని చేశాయి. కరీంనగర్ - నిజామాబాద్- ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అంటే అక్కడి పట్టభద్రుల తీర్పుగా ఈ ఎన్నికల ఫలితాన్ని చూడాల్సి ఉంది. అంతే కాకుండా ఇది నేరుగా రెండు జాతీయ పార్టీల మధ్య పోటీ. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్- బీజేపీలు పోటీ పడుతున్నాయి. తమకు బలం లేని చోట మిత్రపక్షాల కూటములతో పోటీ పడుతున్నాయి. అయితే ఇక్కడి ఎన్నికల్లో రెండు పార్టీలు నేరుగా పోటీ పడటంతో అటు కాంగ్రెస్ సర్కార్ , ఇటు బీజేపీ రెండు చాలా ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకున్నాయి. బీజేపీ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ , బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకుని పని చేశారు. అటు సీఎం రేవంత్ రెడ్డి, పీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రులు, అధికార పార్టీఎమ్మెల్యేలు అదే రీతిలో ప్రచారం చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెల్చుకోవడంతో బీజేపీలో జోష్ పెరిగింది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ట్రాయంగిల్ పోటీని ఎదుర్కొన్న కాషాయం పార్టీ 8 అసెంబ్లీ స్థానాలను, 8 ఎంపీ స్థానాలను గెల్చుకుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతో జరిగిన ఎమ్మెల్సీ పోరులో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండు బీజేపీ ఖాతాలో పడ్డాయి. దీంతో రాష్ట్రంలోని చట్ట సభల్లో కాషాయ పార్టీకి పది మంది సంఖ్యా బలం అంటే రెండు అంకెల స్కోరు కు చేరడం విశేషం. ఓవరాల్ గా 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, మరో ఆరుగురు ఎంపీలు, ఒక రాజ్య సభ సభ్యుడు , తాజాగా ఇద్దరు ఎమ్మెల్సీల బలం బీజేపీది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపుతో కమలం పార్టీ ఉత్తర తెలంగాణలో తన బలాన్ని సుస్థిరం చేసుకుందనే చెప్పాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు కమల నాథులు ఇప్పటి నుండే కసరత్తు ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలోకి దిగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఒక్క స్థానం గెలవలేకపోయింది. బీఆర్ఎస్ కు తమ విజయాలతో చెక్ పెట్టడం ద్వారా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామేనని బీజేపీ నేతలు చెప్పుకునే పరిస్థితి కల్పించారు. స్థానిక సంస్థల్లోను కమలంను వికసింపజేస్తే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అధికార పీఠమేనని పార్టీ నేతలు చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పటికే కేంద్రంలోని ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు వ్యూహాలు రచిస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే బీజేపీ రాష్ట్ర పార్టీకి కొత్త సారథి నియమితుడవుతాడని కమలం సీనియర్లు చెబుతున్నారు. ఈ విజయం ఇచ్చిన జోష్ తో రానున్న రోజుల్లో బీజేపీ అధికార పీఠం దక్కించుకునే దిశగా సాగుతుందని చెప్పక తప్పదు.ఆ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ కుల గణన పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడటం కూడా పార్టీకి నష్టం చేకూర్చింది. అంతే కాకుండా ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు అన్యాయం జరిగిందని ఇందుకు కాంగ్రెస్ పార్టీయే కారణమంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన కామెంట్స్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో కొంత నష్టం చేశాయని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తర తెలంగాణలోని 19 మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రచారంలో భాగస్వామ్యులయ్యారు , కాని రిజల్ట్ భిన్నంగా రావడంతో ఎన్నికలను

# ప్రజాభిప్రాయ సేకరణతో ప్రజల సమస్యల పరిష్కారం




**బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**రాజేంద్రనగర్,మార్చి07(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ మార్నింగ్ వాక్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మణికొండ పార్టీ నాయకులు పుప్పాలగూడ సాయి గౌతమ్ నగర్ తిరిగి స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ముష్కిం చెరువు చుట్టూతా పెద్ద కాంప్లెక్స్ కడుతున్నారని,వాటి డ్రైనేజీ మొత్తం చెరువులో కలుపుతున్నారని,చెరువు స్థలం ఇప్పటికే కొంత మేర అన్యాక్రాంతమైందని,వెంటనే సంబంధిత అధికారులు స్పందించి డ్రోన్ సర్వే చేసి ఫుల్ ట్యాంక్ లెవెల్ తో పాటు బఫర్ జోన్ లను కాపాడుతూ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మొత్తంగా చెత్తా చెదారంతో నిండి ఉన్న కారణంగా దోమల బెడదతో ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారని,అందుకు గాను దోమల నివారణకు వెంటనే డ్రోన్ ద్వారా మందు కొట్టాలన్నారు.ముష్కిం చెరువు పరిసర ప్రాంతాలలో లెక్కకు మించి బోరింగ్ లు వేసి భూగర్భ జలాలు అడుగంటి పోయే విధంగా నీటిని తోడి రాత్రి,పగలు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్మకాలు చేపట్టడం జరుగుతుందని,ముష్కిం చెరువు ప్రక్కన ఉన్న కాలి స్థలంలో రాత్రి కాగానే కొంతమంది అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని తెలుస్తుందన్నారు.విద్యుత్ సమస్య సైతం తీవ్రమైందని,అసలే పరీక్షా సమయం, విద్యార్థులు పరీక్ష సన్నద్ధత అవుతున్న నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.నీటి ట్యాంకర్ల రవాణా చప్పుళ్లతో,కరెంట్ లేమితో,అసాంఘిక కార్యకలాపాల చప్పుళ్లతో రాత్రుళ్లు,నిద్ర కూడా సరిగా పోవడం లేదని భయభ్రాంతులతో పుట గడుపుతున్నామని,తమ ఆవేదనను తెలిపారు.కావున చెరువు ఆక్రమణకు గురికాకుండా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై,అక్రమ నీటి సరఫరాదారులపై సంబంధిత అధికారులు స్పందించి తగిన నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,ఉపేందర్నాథ్ రెడ్డి, గోరికంటి విఠల్, సంఘం శ్రీకాంత్,బండమీది మల్లేష్, మాల్యాద్రి నాయుడు, షేక్ ఆరీఫ్, దిలీప్,కందట ప్రవీణ్, సుమనళిని భాను చందర్, మహేందర్, బొడ్డు శ్రీధర్,రమణ మూర్తి, తిరుపతి, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ జలమండలి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**-ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ గైనకాలజిస్ట్ ఎం.అనిత**

**రాజేంద్రనగర్,మార్చి07**సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉస్మానియా రిటైర్డ్ గైనకాలజిస్ట్ ఎం.అనిత అన్నారు.శుక్రవారం జలమండలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమానికి ఉస్మానియా ఆసుపత్రి వైద్యురాలు ఎం.అనిత (రిటైర్డ్ గైనకాలజిస్ట్) అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈఎన్సీ,డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...బోర్డు మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అటు ఇంట్లో,ఇటు బయట రెండు చోట్ల పనిచేయడం మహిళలకే చెల్లిందన్నారు. ఇంకా జలమండలిలాంటి అత్యవసర శాఖలో పనిచేయడం ఇబ్బందికరమని,అయినా కూడా సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. బోర్డులో కొత్తగా రిక్రూట్ అయిన మహిళా ఉద్యగులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం అంత ఆషామాషీగా రాలేదని,ఎంతో మంది సామాజిక సంస్కర్తల వల్ల వచ్చిందని తెలిపారు.వారి హక్కులను సమర్థంగా వినియోగించుకుని ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ అనిత మాట్లాడుతూ. ఉద్యోగం చేసే మహిళలు జాబ్ తో పాటు కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.అటు ఉద్యోగ జీవితాన్ని, ఇటు వ్యక్తిగత జీవితాన్ని రెండింటినీ బ్యాలెన్స్ చేసుకోవాలని సూచించారు.ఈ హడావుడిలో ఆరోగ్యంపైనా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ముఖ్య అతిథిగా వచ్చిన వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ. మహిళల హక్కులకు వ్యతిరేకంగా జరిగే వాటిపైన పోరాటం చేయాలన్నారు. జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీజీఎంలు అబ్దుల్ ఖాదర్, నారాయణ, చంద్రజ్యోతి, జీఎంలు సుగంధిని, సరస్వతి,అసోసియేషన్ అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ బిల్కిస్ బాను, ప్రతినిధులు, సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,మార్చి07(సూర్యరేఖ)** వివాదాలు ఒకసారి ప్రారంభమైతే,జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుందని,రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి,వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ప్రకటన విడుదల చేశారు.ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో,మార్చి 8వ తేదీ వరకు మెదక్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని,తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

**ఎలాంటి కేసులు రాజీ పడవచ్చొంటే..**

యాక్సిడెంట్ కేసులు,చీటింగ్ (మోసం) కేసులు,కొట్టుకున్న కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,కరోనా సమయంలో నమోదైన కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు),ఇతర రాజీపడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు.

**కోర్టుకు ఎలా హాజరు కావాలి?**

మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే,వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు,నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.తమ ఆధార్ కార్డు తీసుకుని,సంబంధిత కోర్ట్,నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలని,కోర్టులో హాజరైన వెంటనే,రాజీ ప్రక్రియను పూర్తి చేసి,కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుందన్నారు.

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు:**

కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి,సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదు.లీగల్ ఫీజు,కోర్టు ఖర్చుల తగ్గింపు, సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం, ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వివరించారు కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి,న్యాయం పొందాలని సూచించారు.మరిన్ని వివరాలకు సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఎస్సైలను,కోర్టు కానిస్టేబుల్ లను సంప్రదించాలన్నారు.



## కరెంట్ షాక్ తో విద్యార్థికి తీవ్ర గాయాలు

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**




**శేరిలింగంపల్లి,మార్చి07(సూర్యరేఖ)** కరెంట్ షాక్ తో విద్యార్థికి తీవ్ర గాయాలు అయిన సంఘటన చందానగర్ రెయిన్ బో పాఠశాలలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం. చందానగర్ లోని రెయిన్బో స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న గౌరీ,స్నేహితురాలితో కలిసి ఆడుతుండగా షటిల్ కాక్ విద్యుత్ గల పై పడింది.ఇనుపరాడు సహాయంతో కాక్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాకు గురైంది.షాక్ కు గురైన గౌరీని స్థానికులు గమనించి దవఖానకు తరలించారు.కాగా గౌరీ తల్లిదండ్రులు తమ పాప స్కూల్లో ఉందని,ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాపను స్కూల్ నుంచి బయటకు ఎలా పంపిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల క్రితం విద్యుత్ షాకు గురైన గౌరీ గురించి స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదని,పోలీసులు పిలిచినా రావడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని,చేతులతో పాటు కడుపుకు తీవ్ర గాయాలయ్యాయని వారం రోజులుగా ఐసీయూలో చికిత్స పొందుతుందన్నారు.రెయిన్బో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ పాపకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.వారం రోజులగా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అందుబాటులోకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నారంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు.

## జగన్మోహన్ రెడ్డి నోరు జాగ్రత్త..!

**నేమూరి శంకర్ గౌడ్**



**కామారెడ్డి,మార్చి07(సూర్యరేఖ)** జనసేన అధినేత,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు మిమ్మల్ని చీకొట్టి 11 స్థానాలకు పరిమితం చేసిన ఇంకా వైసీపీ వంకర బుద్ధి మారకపోతే రాబోయే రోజుల్లో మీ పరిస్థితి మరింత అద్వానమైన పరిస్థితి వస్తుందని ఆయన అన్నారు.మీ తండ్రి రాజశేఖరరెడ్డి అక్రమంగా సంపాదించిన అక్రమ ఆస్తులతో విరవేగుతున్న నువ్వెక్కడ ప్రజల ఆశీర్వాదంతో ఉప ముఖ్యమంత్రిగా ఎదిగిన మా పవన్ కళ్యాణ్ ఎక్కడ అని ఆయన అన్నారు.నిరంతరం ప్రజల కోసం పాటుపడే మా నాయకుడిపై ఇంకోసారి నోరు జారితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మర్యాదగా ఉండమని హెచ్చరిస్తున్నామని,లేదంటే తెలుగు రాష్ట్రాల బహిష్కరణకు గురికాక తప్పదని నేమూరి శంకర్ గౌడ్ అన్నారు.మార్చి 14న పిఠాపురంలో జరిగే విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో హాజరవుతామని ఆయన అన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం..




**శివంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామ యువకుడు పెద్దపులి మహేష్ తల్లిదండ్రులకు రోడ్డు ప్రమాదం కావడంతో వారిని శివ్వంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పరామర్శించారు.వారికి తనవంతుగా హాస్పటల్ ఖర్చులకు రూ.15 వేలు ఆర్థిక సాయం చేశారు.అదేవిధంగా లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల ప్రభాకర్ ఇల్లు షార్ట్ సర్క్యూట్ ఏర్పడి సిలిండర్ పేలడం పేలి ఇల్లు దగ్ధమయింది.ఈ విషయం తెలుసుకున్న శివంపేట్ మండల్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకుల కోసం రూ.5 వేలు,గ్యాస్ సిలిండర్ ఇవ్వడమే కాకుండా లింగోజి గూడ గ్రామంలో మొదటగా వారికి డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి, మండల నాయకులు వరాల గణేష్,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,గ్రామ సీనియర్ నాయకులు బేస్త కిష్టయ్య,బొమ్మిడాల ప్రభు, గులయ్యగారి కిష్టయ్య,బెస్తా భద్రయ్య,సంద్ర లక్ష్మయ్య,గుర్రాల బాలేష్,బండారి శ్రీనివాస్,బండారి ముత్యాలు, షేక్ అలీ,రాజు,అంజి,సద్దాం,శీను,బాసంపల్లి నరసింహులు ,పెద్దపులి సతీష్,గొల్ల స్వామి,దినేష్ రెడ్డి,తలారి హనుమంతు,పిల్లి సుధాకర్,గులేగారి రవి పిల్లి నరేష్,అందే నర్సింలు,ముస్కురి కన్నయ్య, అరుణ్,చింత శ్రీకాంత్,భవీన్ రెడ్డి,పిల్లి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


# బెల్లంపల్లిలో ట్రాఫిక్ సమస్య తీర్చండి..


**పాత బస్టాండ్ నుంచి కాంట వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి..**




**బెల్లంపల్లి,మార్చి 07(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ ఏసిపి రవికుమార్ కి వినతి పత్రం అందజేత ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని పాత బస్టాండ్ నుండి కాంటవరకూ ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ఏసీపి రవికుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని,పుర విధులలో ట్రాఫిక్ సమస్య ప్రధాన సమస్యగా మారిందని తెలిపారు.పార్కింగ్ స్థలం లేక రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారని,రాత్రి సమయంలో రావలసిన హెవీ వెహికల్స్ ఉదయం రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.దుకాణ యజమానులు సైతం షాపుల ముందు ఉన్న కాస్త స్థలాన్ని టీషాపులకు, తోపుడుబండ్లకు,జ్యూస్ స్టాళ్లకు,కిరాయిస్తూ పార్కింగ్ స్థలం లేకుండా చేస్తున్నారని వాపోయారు.నడిరోడ్డు పైన వాహనాలు పెట్టే పరిస్థితి తీసుకొస్తున్నారని,ఆర్టీసీ బస్సులు కూడా రోడ్డుపైనే ఆపే పరిస్థితి నెలకొందని చెప్పారు.కావున ప్రజల సౌకర్యార్థం పట్టణంలో పాల్గొని స్థలాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకొని,ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని హెవీ వెహికిల్స్ ను రాత్రి సమయంలోనే అనుమతించే చర్యలు తీసుకోవాలని కోరారు. షాపుయాజమాన్లతో మాట్లాడి షాపుల ముందు ఉన్న చిన్నచిన్న బండ్లను,తీసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏసీపికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్,ఆర్డీవో కు కూడా వినతి పత్రాలు అందజేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంసిపియూ పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,మండల కార్యదర్శి అరపెల్లి సతీష్,పోలోజు రామకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తగ్గిన చికెన్,గుడ్ల ధరలు..





**అమాంతంగా పెరిగిన మాంసం చేపల ధరలు..**

**రామాయంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా చికెన్ తినే ప్రియులంతా సతమతమవుతున్నారు. మన పక్క రాష్ట్రంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకడం కోళ్ళు చనిపోవడంతో మన రాష్ట్రంలో చికెన్ తినాలంటేనే ప్రజలు జంకుతున్నారు.సాధారణంగా చికెన్లు లభించే విభిన్న రకాల ఐటమ్స్ మరి ఇతర వాటిలో లభించకపోవడం తెలిసిందే కావున మాంసం ప్రియులకు చికెన్ తిని ప్రీతిపాత్రమైనది. గత 10 రోజులుగా చికెన్ తినాలంటే జనం జంకుతున్నారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ వాటిని కొనలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పవచ్చు.. బ్లడ్ ఫ్లూ వైరస్ ప్రభావంతో పౌల్ట్రీ యజమానులు,చికెన్ సెంటర్ యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రామాయంపేట నిజాంపేట నార్సింగ్ మండలాల్లోనీ చికెన్,కోడిగుడ్ల ధరలు భారీగా పడిపోయాయి.ప్రజలు చికెన్ తినేందుకు భయపడుతున్నారు.చికెన్ కొనడానికి కూడా ప్రజలు ఇష్టపడడం లేదు.దీనితో పాటు గ్రామీణ ప్రాంతాలలో చికెన్ షాపులు మూతపడుతున్నాయి.అదేవిధంగా కోడిగుడ్లు తినాలనుకున్న ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు.దీంతో చికెన్ కోడిగుడ్ల ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.240 పలికిన చికెన్ నేడు 150 రూపాయలు కాగా 7 రూపాయలు అమ్మిన కోడిగుడ్లు 5 రూపాయలకు తగ్గుముఖం పట్టాయి.బర్డ్ ఫ్లూ వ్యాధి కనిపించక పోయినప్పటికీ పక్క రాష్ట్రాలలో ఈ ప్రభావం ఉండటం వలన ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు అధిక సంఖ్యలో ఉన్నందువలన ఆ ప్రాంతం వారు చెప్పిన మాటలకు చికెన్ తినేందుకు భయపడుతున్నారు. నాన్ వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ తినడానికి ఇష్టపడతారు. బంధువులు మిత్రులు వచ్చిన ఫ్రెండ్స్ కలిసిన పార్టీ చేసుకోవాలన్నా ఆదివారం చికెన్ ఉండాల్సిందే.బర్డ్ ఫ్లూ వ్యాధి కారణంగా చికెన్ తింటే ఏమి అవుతుందో అనే భయంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

**-భారీగా పెరిగిన మటన్ ధర రూ.కిలో 800..**

చికెన్ సమస్య కారణంగా మటన్ ధర ఒక్కసారిగా కొండెక్కి కూర్చునట్లుగా ఉంది. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ తినకపోవడం వలన మటన్ అమ్మే మాంసం దారులు కిలో ధర 700 నుండి 800 రూపాయలకు అమాంతం 100 రూపాయలు పెంచారు.200 రూపాయలకు అమ్మే చేపలు అమాంతం 300కు పెరిగిపోయాయి.చికెన్ తినకపోవడంను ఆసరాగా తీసుకొని మటన్ అమ్మే యజమానులు అధిక ధరలను పెంచి విక్రయాలు చేపడుతున్నారు.ఈ విషయంలో చాలామంది కొనలేని దుస్థితిలో తినలేని పరిస్థితిలో ఉన్నారు.అటు చికెన్ తినలేక అధిక ధర పెట్టి మటన్ కొనలేక మాంసం ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మంచి చెడు అన్ని రకాల మేకలను కోస్తూ మాంసం విక్రయిస్తున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కనిపించడం లేదు.

# ఇన్స్పైర్ కు రాంపూర్ విద్యార్థి ఎంపిక..





**నిజాంపేట,మార్చి07 (సూర్యరేఖ)** మండలం రాంపూర్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి దనేష్ ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పైర్ అవార్డు ఎంపిక కావడానికి కృషి చేసిన గైడ్ టీచర్ అన్నారం అర్జున్,విద్యార్థి దనేష్,లను ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, సుకన్య,నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్,చైర్మన్ ఇందిర,ఉన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు..

**క్షమాపణలు చెప్పాలి..లేకుంటే చర్యలు**

**బండి ప్రభాకర్ యాదవ్**






**బెల్లంపల్లి,మార్చి 07 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోషల్ మీడియా ద్వారా కించపరిచే విధంగా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ మాట్లాడడం సరైనది కాదని ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భేషరతుగా ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే పార్టీ అధిష్టానం తీసుకునే చర్యలకు బాధ్యుడు అవుతారని హెచ్చరించారు. బెల్లంపల్లిలో ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధి మన ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేస్తున్నారని,అది మీకు కనబడడం లేదా అని ఆయన ప్రశ్నించారు.బెల్లంపల్లి ప్రజల చిరకాల కోరిక బుగ్గ రోడ్డు అన్ని పర్మిషన్లు తీసుకువచ్చి రోడ్డు వేయించిన ఘనత ఎమ్మెల్యే గడ్డం వినోద్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు ఖదీర్,తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లిలో అగ్నిప్రమాదం..రెండు బైకులు దగ్ధం

**షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం.!**



**రాజేంద్రనగర్,మార్చి 07** మైలార్ దేవ్ పల్లిలోని ఓ బైక్ మెకానిక్ దుకాణంలో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో 2 బైక్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బైక్ రిపేర్ షాప్ లో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో రెండు బైకులు పూర్తిగా కాలిపోయాయి.స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.ఈ మేరకు మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నస్కల్ లో కోతుల బెడద..



**నిజాంపేట,మార్చి07(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రోజురోజుకు కోతుల బెడద పెరిగిపోతుంది.ఈ కోతుల తీవ్రత వల్ల గ్రామంలో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.అలాగే గ్రామంలోనే కాకుండా పంట పొలాలలో సంచరించడంతో రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వరి పంటలే కాకుండా మొక్కజొన్న పంటలపై దాడి చేస్తున్నాయని రైతులు ఆందోళన గురవుతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి కోతుల నుంచి విముక్తి కల్పించాలన్నారు.

# సేవాలాల్ భవనం నిర్మాణం చేపట్టాలని ఇండస్ట్రియల్ ఎండిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి 07 ( సూర్యరేఖ)** సేవ లాల్ భవన్ నిర్మాణం చేపట్టాలని ఇండస్ట్రియల్ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం కలిశారు. హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెలుగు గుట్ట వద్ద రూ.40 లక్షల నిధులతో మంజూరు ఐన సేవ లాల్ భవనం నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ఇండస్ట్రియల్ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డిని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మంజూరు కాపీని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ అవార్డు గ్రహీత కేతవత్ సొంలాల్ నాయక్,భూక్యా భీమానాయక్,రాజు నాయక్,రవి నాయక్,కిషోర్ నాయక్,మాలు నాయక్, పట్టియ నాయక్,వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**ఉప్పల్,మార్చి 07 (సూర్యరేఖ)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా మహిళా సాధికారత విభాగం నుండి డా.ఎన్ రాజశ్రీ సమన్వయకర్తగా వ్యవహరించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ...విద్య ద్వారానే నిజమైన సాధికారత సాధ్యమన్నారు.కన్వీనర్ డా.ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ...ఆర్థిక సాధికారతతో మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలని కోరారు.ఆంగ్ల సహాఆచార్యులు డా.జి.తిరుపతయ్య "ఆడపిల్లననీ" అనే గీతం ఆలపించారు.అకడమిక్ కో-ర్డినేటర్ కె.గీత మాట్లాడుతూ...జెండర్ స్పృహ కలిగి ఉండాలని,స్త్రీ పురుష పరస్పర అవగాహన, సర్దుబాటు,మద్దతు తోనే సహజీవని సాధ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా సిబ్బందిని ప్రిన్సిపాల్,అధ్యాపకులు సన్మానించుకున్నారు.మహిళా సాధికారత విభాగం నుండి వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,కె.గీత, డా.ఎస్ యమునారాణి, వి.అరుణ,జి.శ్రీదేవి, జి.మమత పాల్గొనగా,అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య,పి.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్,డా.వి.చంద్రకళ, పి.ధనలక్ష్మి, పి.వెంకటేశ్వర్లు,భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన మెహెందీ పోటీలలో ఎ.భవాని(బికాం),పి ప్రనూష (బిఎస్సీ), ఆర్ సంధ్య (బిఎస్సీ), శ్రేయ (బిఏ), లను విజేతలుగా ప్రకటించారు.అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేశారు.

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో దశల వారిగా అభివృద్ధి పరుస్తా





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి 07 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలో రూ.15 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. మల్లాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మల్లాపూర్ డివిజన్ వాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజియం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్,స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి, యాదగిరి, ప్రభాకర్ రెడ్డి,ముత్యాలు, అంజయ్య, సోమిరెడ్డి, దశరథ్, రవీందర్,చిన్న, కృష్ణారెడ్డి, వెంకట చారి, జనార్దన్, కుందన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తండా వాసుగౌడ్,ఫైళ్ల ప్రవీణ్, మన్నెం, సత్తిరెడ్డి, సంతోష్ యాదవ్, పరమేష్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, ఉస్మాన్,రఘు,సీతాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్లచెరువును కబ్జాల నుంచి కాపాడండి





**భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోండి..**
**చెరువు పరిరక్షణకు చుట్టూ కంచెను నిర్మించండి..**
**ఇళ్లు,ప్లాట్లు కోల్పోయే వారికి పరిహారం చెల్లించండి..**
**హైడ్రా కమిషనర్‌ను కోరిన**
**కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,మార్చి 07 (సూర్యరేఖ)** ఉప్పల్ నల్లచెరువు 2007కు పూర్వం నిండు కుండ వలె ఉండేదని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.నేడు చెరువు మూడు వైపులా కబ్జాలకు గురయిందన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని చెరువు పరిరక్షణకు కంచెను నిర్మించాలని కోరారు.చెరువు పరిరక్షణకు పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు. ఉప్పల్ నల్లచెరువు పరిరక్షణపై కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పలు విషయాలను వివరించారు.నల్లచెరువు వరంగల్ జాతీయ రహదారి పక్కన సుమారు 120 ఎకరాల విస్తీర్ణంతో కళకళలాడుతూ ఉండేదన్నారు. ఉప్పల్,మేడిపల్లి రెవెన్యూ (గతంలో ఘట్‌కేసర్) మండలాల పరిధిలో ఉందన్నారు.ఇది ఉప్పల్, బోడుప్పల్ ప్రాంతాలకు మధ్యలో ఉందని తెలిపారు. నల్ల చెరువు ఎప్పుడు నిండుగా ఉండటంతోనే ఉప్పల్, బోడుప్పల్,పీర్జాదిగూడ ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటకుండా కాపాడుతుందన్నారు. 2007 ముందు పద్ధతి ప్రకారం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను రెవెన్యూ,ఇరిగేషన్,లేక్స్ విభాగం, హెచ్ఎండీఏ విభాగాల అధికారులు సంయుక్తంగా గుర్తించేవారని గుర్తు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన హద్దు రాళ్లను కూడా పెట్టేవారన్నారు.2008 నుంచి బోడుప్పల్ వైపుకు నల్లచెరువులో కబ్జాలు మొదలయ్యాయి. అయినప్పటికీ నాడు ఘట్‌కేసర్ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉప్పల్ రెవెన్యూ విభాగం అధికారులు ఘట్‌కేసర్ వారి మీద నెట్టేసి తమకేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ వచ్చారన్నారు.పొత్తుల చెరువు కావడంతో ఉప్పల్, ఘట్‌కేసర్ రెవెన్యూ విభాగాల అధికారుల సమన్వయ లోపం,నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు మొదలయ్యాయని గుర్తు చేశారు.రెండు ఏళ్లల్లోనే బోడుప్పల్ వైపుకు ఏకంగా చెరువును పూడుస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.2011లో మరో కొందరు బోడుప్పల్ వైపు చెరువులో రాత్రికి రాత్రే మట్టిపోసి పూడ్చేసి కబ్జాకు పాల్పడ్డారన్నారు.నాటి తహశీల్దార్ లచ్చిరెడ్డి ఈ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు బనాయించారని గుర్తు చేశారు.పూర్తి స్థాయిలో చెరువును సర్వే చేయించి కబ్జాలను గుర్తించారని తెలిపారు.దీనికి సంబంధించిన మ్యాప్‌లను సైతం సిద్ధం చేయించారన్నారు.2017-18లో గత ప్రభుత్వం చెరువు అభివృద్ధి,సుందరీకరణకు రూ.11 కోట్ల నిధులను కేటాయించిందన్నారు.చెరువులో అభివృద్ధి,సుందరీకరణ పనులను ఏమీ చేపట్టలేదన్నారు.చెరువు మధ్యలో నుంచి కట్ట (బండ్)ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. పనులు చేయకపోగా నిధుల వృధాతో పాటు చెరువు కబ్జాకు తెర లేపారని గుర్తు చేశారు.దీంతో చెరువు మూడు వైపులా సుమారు 35 ఎకరాలకు పైగా చెరువు భూమి కబ్జాకు గురవుతూనే ఉందన్నారు.కొందరు చెరువులో మట్టిపోసి అద్దెలకు ఇచ్చుకొని లక్షల రూపాయలు ఈ రూపంలో తీసుకుంటున్నారని తెలిపారు.బోడుప్పల్ వైపుకు మళ్లీ ఇళ్ల నిర్మాణాలను చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. నల్లచెరువు లోపల ఒకరు ఏకంగా మట్టిపోసి ఓ ప్రార్థన మందిరాన్ని కూడా నిర్మించినప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు.మందిరం ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చెరువుకు మూడు వైపులా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వివరించారు. చిన్న చిన్న ప్లాట్లను చేసి పేదలకు అమ్ముతు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. చెరువును ఇప్పుడు కాపాడకపోతే మిగిలే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రెవెన్యూ,ఇతర విభాగాల వద్ద తప్పుడు మ్యాప్‌లు ఉన్నాయన్నారు.2010-11కు పూర్వం ఉన్న మ్యాప్‌లను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం చెరువులో ఉన్న కబ్జాలను తొలగించాలన్నారు.చెరువు పరిరక్షణకు చెరువు మధ్యలో ఉన్న బండ్(కట్ట) బయట హద్దులను గుర్తించి చెరువు చుట్టూ పరిరక్షణకు కంచెను ఏర్పాటు చేయాలని కోరారు.

# జనరిక్ ఔషధం ఉత్తమం అపోహాలు వద్దు..





**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,మార్చి 07 (సూర్యరేఖ)** జనరిక్ ఔషధం ఉత్తమం ...అపోహాలు వద్దని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.జన్ ఔషధీ దివాస్ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ తో కలిసి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...తక్కువ ధరకు జనరల్ మందులు మెడికల్ షాప్ లో లభిస్తాయని అన్నారు. ప్రతి ఏటా ఔషధీ దివస్ ని జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సౌసిల్య రాణి,కరుణ దేవి,కెమిస్ట్ సురేష్, సూపర్వైజర్ భోగా ప్రకాష్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఏదుల్లా కొండల్ రెడ్డి శ్యామ్,బంటి,తదితరులు పాల్గొన్నారు

## చిలుకానగర్ సెక్షన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి**




**ఉప్పల్,మార్చి 07(సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 8వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు దేవేందర్ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో దేవేందర్ నగర్,అంబేద్కర్ నగర్,గౌతమినగర్,రాజీవ్ నగర్, అన్నపూర్ణకాలనీ,వీరారెడ్డి కాలనీ,ఇంద్రానగర్,జ్యోతి నగర్,కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.అలాగే హేమనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాయిభవాని నగర్,గాయత్రి హిల్స్,మల్లయ్య నగర్,వాసవినగర్,రెడ్డిస్ కాలనీ,తిరుమల మెడోస్ సాన్వి అపార్ట్మెంట్స్,హేమ నగర్ లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.విద్యుత్ వినియోగ దారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళా..



**కౌల్చారం,మార్చి 07 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కౌల్చారం మండలం దేశ్య తాండ ప్రాథమిక పాఠశాల యందు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు కరుణాకర్, వీరకుమార్,కవిత, పర్యవేశించారు

## డబ్బులు కట్టి మూడేళ్లు గడిచిన తమకు ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్ ఇవ్వడం లేదు..

**లక్ష రూపాయలు కట్టి**
**లబోదిబోమంటున్న రైతు...**



**రామయంపేట మార్చి 07 (సూర్యరేఖ)** విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కనెక్షన్ కోసం డబ్బులు కట్టి మూడేళ్లు గడిచినా తమకు ట్రాన్స్ ఫార్మర్ కనెక్షన్ ఇవ్వలేదని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.మల్లన్న సాగర్ భూమి కోల్పోయిన పోకల బాలరాజు అనే రైతు ఇటీవల రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో సాగుభూమి కొనుగోలు చేశాడు.అందులో విద్యుత్ కనెక్షన్ కోసం లక్ష రూపాయలు విద్యుత్ అధికారులకు డీడీలు చెల్లించినప్పటికీ విద్యుత్ అధికారులు ఇప్పటివరకు కనెక్షన్ ఇవ్వడంలేదని లబోదిబోమంటున్నాడు.ఈ విషయంలో ఇప్పటికైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ కు కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ అధికారులను వేడుకుంటున్నాడు.

## మహిళలు ఉన్నత శిఖరాలు ఎదగాలి :

**ప్రముఖ సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి.**



**చేగుంట,మార్చి 07 (సూర్యరేఖ)** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా అయిత పరంజ్యోతి మాట్లాడుతూ... మహిళలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని,ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు కాబట్టి మహిళలు చదువుకున్నప్పుడే దేశాభివృద్ధి చెందుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఎంఈఓ నీరజ,ఏపిఓ శ్వేత,ఏపిఎం లక్ష్మి నర్సమ్మ,మహిళా ఉపాధ్యాయులు రాధా, రమా,రమాదేవి,సరస్వతి, భవాని,శ్రీవాణి,రేఖ,ఉమా విజయలత,మండల మహిళా ఉద్యోగాలు పాల్గొన్నారు

# ఎండుతున్న పంటలు..





**కన్నీరు మున్నీరవుతున్న రైతన్నలు..**

**మా గ్రామాలకు కాలువ తీసుకురండి**

**రైతు చంద్రయ్య..**

**రామయంపేట,మార్చి 07(సూర్యరేఖ)** భూగర్భ జలల్లో నీళ్లు లేక రైతుల పొలాల్లో బోర్ మోటార్లు పూర్తిగా తగ్గిపోయాయి. ఈ మేరకు నిజాంపేట మండల వ్యాప్తంగా నందగోకుల్, నస్కల్, చల్మెడ గ్రామాల్లో బోర్ మోటార్లు తగ్గుముఖం పట్టాయి.దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.వరి నాట్ల సమయంలో అధికంగా పోసిన బోరు మోటార్లు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టడంతో ఏమి చెయ్యాలో అర్థం కాకా రైతులు తలలు పట్టుకుంటున్నారు. బోరమోటార్లను నమ్ముకొని వరినాటు, భూమి ఉన్నవరకు వేశామని, ఇప్పుడు బోర్లు పొయ్యకపోవడంతో చాలా వరకు వరి పంటలు ఎండిపోవడంతో పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఉందని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. చేతికి వచ్చిన పంటలు ఎండ తీవ్రతకు ఎండిపోతుంటే ఏమి చెయ్యాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు.మండలంలో కొన్ని గ్రామాలకు కాళేశ్వరం నీరు కాలువల ద్వారా వస్తున్నాయని, తమ గ్రామాలకు కూడా నీరు వచ్చేలా చూడాలని ప్రభుత్వన్ని వేడుకుంటున్నారు.కాళేశ్వరం నీరు కాలువల ద్వారా ప్రతీ గ్రామంలో గల చెరువులలోకి పంపించినట్లయితే భూగర్భ జలలు పెరిగి బోర్లు సంమృద్ధిగా పోస్తాయని అభిప్రాయ పడుతున్నారు.

**- మా గ్రామాలకు కాలువలు తీసుకురండి..**

**రైతు చంద్రయ్య**

మా గ్రామాలకు కాలువలు లేకపోవడంతో కాళేశ్వరం నీరు రావడం లేదు.మా పంటలకు కాళేశ్వరం నీరు అందించండి.! కాలువల ద్వారా కాళేశ్వరం నీరు గ్రామాలలో చెర్వులోకి వదిలితే భూగర్భ జలాలు పెరుగుతాయి.

## ప్రభుత్వ డిగ్రీ ,పీజీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం






**ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్**

**బెల్లంపల్లి,మార్చి 07 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒకరోజు ముందుగా శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా ఏటా నిర్వహిస్తున్నట్లుగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.కళాశాల అభివృద్ధికి కృషి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వివిధ విభాగాలలో మరిన్ని వనరులు సమకూర్చుకోవలసిన ఆవశ్యకత గురించి తనకు ప్రిన్సిపాల్ వివరించారని.ఈ మేరకు తన వంతు కృషి చేస్తానని తహశీల్దార్ జోష్న హామీ ఇచ్చారు.డిప్యూటీ తససిల్దార్ మాట్లాడుతూ... మహిళా విద్యార్థులు, అధ్యాపకులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళలు కీలకంసమాజంలోని అన్ని రంగాల అభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకమని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న వారిలో విద్యార్థులు ముందున్నారని కొనియాడారు. అదేవిధంగా మహిళ అధ్యాపకులు సైతం కళాశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలరించిన పాటలు,ఆకట్టుకున్న మాటలు,అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాడిన పాటలు అలరించాయి. ఆలోచింపజేశాయి.పలువురు విద్యార్థులు, వక్తలు మాట్లాడిన మాటలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, తహశీల్దార్ జోత్స్న,డిప్యూటీ తహసిల్దార్ కల్పన,కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కో-ఆర్డినేటర్ ఎంఎ రేష్మ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





**రాజేంద్రనగర్,మార్చి 07** రాజేందర్ నగర్ లోని రంగారెడ్డి జిల్లా ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుక్రవారం సందర్శించారు.మూడు నెలలకు ఒకసారి జరిగే సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన చేసారు.ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి,బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు,ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు.ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు.కలెక్టర్ వెంట రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి,తహసీల్దార్ రాములు, ఎన్నికల విభాగం అధికారులు,జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,కాంగ్రెస్ జిల్లా కార్య దర్శి కోరని బాల్ రాజ్,సిపిఐ జిల్లా నాయకులు పానుగంటి పర్వతాలు తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి**





**ఉప్పల్,మార్చి 07 (సూర్య రేఖ)** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని శుక్రవారం సాయంత్రం వారి నివాసంలో ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు అరుణ్ పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి ఉప్పల్ నియోజక వర్గంలోని 10 డివిజన్లలో యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డివిజన్ నియోజకవర్గం కమిటీలు త్వరలో అధ్యక్షుడి తో కలిసి పూర్తి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ బలోపేతం కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు.అనంతరం ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గంలోని పది డివిజన్లో యూత్ కాంగ్రెస్ కమిటీని త్వరలోనే పూర్తి చేస్తామని రాష్ట్ర అధ్యక్షులుకి తెలియజేసినట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో యూత్ కమిటీలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ అధ్యక్షులు జయంత్, యూత్ కాంగ్రెస్ కమిటీ వినేష్,పర్వేష్,రేవంత్, పాషా, సాయి,రఘు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శివంపేటలో ఉచిత కంటి పరీక్షా శిబిరం..








**శివంపేట,మార్చి07 (సూర్యరేఖ)** మండల కేంద్రమైన శివంపేటలోని గ్రామపంచాయతీ ఆవరణలో వాసన్ కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రామప్రజలకు ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో పాల్గొన్నవారికి ఉచితంగా మందులు ఇచ్చారు.కంటి చూపు తగ్గిన 14 మందిని గుర్తించి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయుటకు సికింద్రాబాద్ హాస్పటిల్ కు తీసుక వెళ్లడం జరిగింది.ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఉచిత కంటి ఆపరేషన్ కు వెళ్లే 14 మంది పేషంట్లకు వారికి ఖర్చుల నిమిత్తం రూ.500 చొప్పున్న రూ.7 వేలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ... వాసన్ కంటి ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసన్ డాక్టర్ల బృందం ప్రేరణ,చంద్రశేఖర్,సోము, అక్షయాల తోపాటు మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,పైనం యాదగిరిలు పాల్గొన్నారు.

## దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నాం..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయి శేఖర్**



**ఉప్పల్,మార్చి 07 (సూర్యరేఖ)** నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క వల్ల తీవ్రమైన దోమల సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల నివారణ కోసం శుక్రవారం కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగం అధికారులు పటేల్ కుంట చెరువులో డ్రోన్ యంత్రం సహాయంతో దోమల నివారణ రసాయనాలను పిచికారి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గుర్రపుడెక్క తొలగించే పనులను అధికారులు చేపట్టాలని కోరడమైనది.చెరువుకు ఆనుకుని ఉన్న మసీదులో రంజాన్ మాసం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు జరుగుతాయి. కాబట్టి దోమలు సమస్య లేకుండా చూడాలని అధికారులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ.రమేష్ సూపర్వైజర్ నర్సింగ్ రావు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్,జియా,సంతోష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్మ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..






**రాజేంద్రనగర్,మార్చి07** మహిళలు వృత్తిపరంగా తమ ఉనికిని చాటుకోవడానికి తమను తాము వేగవంతం చేసుకోవాలని న్యూఢిల్లీలోని ఐసీఏఆర్-డీకేఎంఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ అగర్వాల్ నార్మ్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ అన్నారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎస్టీఈఎం విభాగాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని,నాయకత్వ స్థానాల్లో కూడా రాణించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.హైదరాబాద్‌కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త పి.పద్మావతి,మహిళలు స్వీయ సంరక్షణ,స్వీయ పురోగతిపై దృష్టి పెట్టాలని సూచించారు.మారిన సామాజిక పరిస్థితులలో భారతదేశంలో మహిళా అభివృద్ధి కి చాలా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆమె నొక్కి చెప్పారు.మహిళా సాధికారత మాట లలో కాకుండా ఆచరణలో ఉండాలని,కుటుంబ స్థాయిలోనే అమలు కావాలని నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.సి.అగర్వాల్ అన్నారు.ఈ సందర్భంగా నార్మ్ భారతదే శంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్ అనే పుస్తకాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్,నార్మ్ మహిళా సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ బి.నిర్మల,ఇతర సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.డాక్టర్ వి.రామసుబ్రమణియన్,ఆర్ఎస్ఎం విభాగం అధిపతి కృతజ్ఞతలు తెలిపారు. నార్మ్ అధ్యాపకులు,సిబ్బంది,కాంట్రాక్టు సిబ్బంది,అకాడమీ అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత





**పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..**
**సానెం రాజు గౌడ్**



**రాజేంద్రనగర్,మార్చి 07** గణేష్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని వాటర్ ప్యూరిఫైర్ ను అందజేసి వ్యాపారవేత్త తన ఉదారతను చాటుకున్నారు. విద్యార్థులు త్యాగునీటి సమస్యతో పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కాటేదాన్ కు చెందిన సానెం రాజుగౌడ్ తన తల్లిదండ్రులు పురుషోత్తంగౌడ్,పెంటమ్మ,ల జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేశారు.అలాగే రూపాయలు 11 వేల నగదు,అతని మిత్రులు కమల్ కుమార్ అగర్వాల్ రూ.10 వేలు,సరోజ్ కార్ రూ.5 వేలు పాఠశాల అభివృద్ధి కోసం అందజేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ... సాటివారికి సేవ చేయాలనే భావనతో తాను సంపాదించిన దాంట్లో నుంచి కొంత పాఠశాల అభివృద్ధికి ఖర్చుచేసి అవసరమైన వసతులను సమకూర్చుతున్నట్టు చెప్పారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉండొద్దనే ఉద్దేశంతో పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కాటేదాన్ పరిశ్రమలు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చి దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కువగా పేద,మధ్యతరగతి పిల్లలు చదువుకునే పాఠశాలలను కార్పొరేట్ సంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో ముందడుగు వేస్తున్నామని చెప్పారు. గట్టయ్య,బాస శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం





**స్పీకర్ గడ్డం ప్రసాద్,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మార్చి 07** రాజేంద్రనగర్ సర్కిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ సభ్యులు ఇరువురితో సమావేశమయ్యారు.ఏప్రిల్ 5 వ తేదీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి,ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్, టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం తరఫున ఏర్పాట్లు ఘనంగా చేస్తామని హామీ ఇచ్చారు.అందర్నీ కలుపుకుంటూ పోయి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ ,కోశాధికారి మంగలారం శ్రీనివాస్, వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకుడు వనం నర్సింహా మాదిగ ,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ ,మాజీ అధ్యక్షులు పలుగుచెరువు మహేష్, పంబాల రాజు,గోల్కొండ రాజు,మంత్రి చంద్ర శేఖర్,పచ్చ నర్సింగ్ రావు,పోయిల మోహన్ రావు,నత్తి ధనుంజయ్, సరికొండ వెంకటేష్,కార్యవర్గ సభ్యులు రగడం పల్లి శ్రావణ్,కోరని మైపాల్,వీర్లపల్లి నవీన్, వీర్లపల్లి మహేష్ ,జోగి శ్రీనివాస్, పి.ప్రవీణ్ కుమార్, గోల్కొండ యాదయ్య, ఏ.బాబురావు, గొడుగు సంజీవ, ప్రసాద్,రమేష్,ఎడ్లకాడి చంద్ర శేకర్,బర్ల సుమన్,ఎరుకలి అశోక్,బెంజిమేన్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కి మరింత ఆదాయం చేకూరుస్తాం

**మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**
**రైతులకు వర్తకులకు సమన్యాయం ఉండేలా చర్యలు**
**రైతులకు మార్కెట్లో కనీసం సదుపాయాలు కల్పిస్తాం**
**మామిడి సీజన్లో రైతులకు ఎలాంటి లేకుండా చూస్తాం**



**ఇబ్రహింపట్నం,మార్చి 07(సూర్యరేఖ)** బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 2025 -26 కి బడ్జెట్ సంబంధించిన సమావేశాన్ని పాలకవర్గంతో ఏర్పాటు చేయడం అనంతరం బడ్జెట్ ప్రతిపాదనలను తీర్మానం చేసి పంపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2025 -26 కి సంబంధించిన సంవత్సరానికి మార్కెట్ పాలకవర్గం హాజరై బడ్జెట్ కి ఆమోదముద్ర వేసి ప్రతిపాదనలనుపై అధికారులకు పంపించామని అన్నారు.గడ్డి అన్నారం మార్కెట్ ను మరింత లాభాల బాటలో ఉంచుతామని అన్నారు.రైతుని సంతోషంగా ఉంచడమే మా ధ్యేయం మనీ,వచ్చే మామిడి సీజన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కనీస సదుపాయాలు కల్పిస్తామని ఇప్పటికే అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతులకు వర్తకులకు సమన్వయము ఉండేలా చూస్తున్నామన్నారు.కోహెడ మార్కెట్ కి సంబంధించి ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నాం.ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే పూర్తి అయ్యిందని,పాలన పరంగా అనుమతులు రాగానే ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రితో శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,జైపాల్ రెడ్డి, అంజయ్య,లక్ష్మి,నరసింహ,గోవర్ధన్ రెడ్డి,నవరాజ్,గణేశ్ నాయక్,మచ్చేందర్ రెడ్డివెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం,కమిటీ అధికారులు హర్ష,రాజ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్



**శివంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన కొంతమందిని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా నాయకులు ,బండారి గంగాధర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు దొంతి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చింతల సంజీవులు,చింతల బాలయ్య,చింతల యాదయ్యని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి చేర్చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య,గులేగారి కిష్టయ్య,బండారి ముత్యాలు,బండారి ఎల్లయ్య, బండారి శ్రీనివాస్ , సంద్ర లక్ష్మయ్య,ఛెన్నపురం నరసింహులు,రంగప్ప శ్రీశైలం,మాజీ మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు,బిజిఆర్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నాగరాజు, బండారి సాయికిరణ్,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ ను నిషేధించి స్టెయిన్లెస్ బాటిళ్లను వాడుతున్న మండల అధికారులు..



**రామాయంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** రామాయంపేట మండలంలో అన్ని ప్రభుత్వ సంస్థలలో యూజ్ ప్లాస్టిక్ నిషేధించడానికి, నివారించడానికి ముందుగా మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల సిబ్బంది,అధికారులు ప్లాస్టిక్ నిషేధించి స్టెయిన్లెస్ బాటిలను ఉపయోగించారు.ఈ సందర్భంగా శుక్రవారం మండల తహసిల్దార్ రజనీ కుమారి మాట్లాడుతూ... అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థలలో తాగునీటి వినియోగం కోసం స్టెయిన్లెస్ స్టీల్ ,గ్లాస్ బాటిళ్లను ఉపయోగించాలని తెలిపారు. అదేవిధంగా తాగునీటి కోసం స్టెయిన్లెస్ స్టీల్,గ్లాస్ బాటిళ్లను ఉపయోగించే వ్యవస్థను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ బాటిళ్లను ఉపయోగించడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అది అమలు చేయాలని తెలిపారు.అందుకే మండల స్థాయి గ్రామీణ స్థాయిలో మున్సిపాలిటీతో పాటు అన్ని విద్యా సంస్థలలో తాగునీటి కోసం స్టెయిన్లెస్ స్టీల్ గాజు బాటిళ్లను ఉపయోగించాలని వెల్లడించారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎంపీడీవో షాజీలోద్దీన్..



**రామాయంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం మండల ఎంపీడీవో షాజీలోద్దీన్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మండల ఎంపీడీవో పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఏ విధంగా అందిస్తున్నారన్న విషయంలో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వంటశాల గది,బియ్యం స్టాక్ ను ఆయన పరిశీలించారు.రాబోయే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులు ఎలా చదువుతున్నారని వారితో సంభాషించారు.పదో తరగతి వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.విద్యార్థులకు సంబంధించిన పలు రికార్డులను పాఠశాలలో పరిశీలించారు.అదేవిధంగా వంటగదిలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రతిరోజు పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

## ఎస్టీ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం..



**రామాయంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో గ్రామద్యోగ్ వికాస్ యోజన 2024 -25 క్రింద ఖాధి,గ్రామీణ పారిశ్రామిక కమిషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాము ఎస్టీ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...న్యాక్ ఆధ్వర్యంలో ఎస్టీ మహిళలకు ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల 6 నుండి 25 వరకు 20 మంది మహిళలతో 15 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణకు సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.శిక్షణ కాలంలో మహిళలకు భోజన వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ పూర్తయిన మహిళలకు రూ.3 వేలు స్టయిఫండ్ తో పాటు కుట్టు మిషన్ కిట్టు కూడా అందజేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలు రుణాలు తీసుకోని కుట్టు మిషన్ షాపులు పెట్టుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో న్యాక్ ఇన్చార్జి నిజాముద్దీన్,డేమాన్ స్టేటర్ ఐలయ్య,రామకృష్ణ చారి, శిక్షకురాలు భక్తమాల పాల్గొన్నారు.

# వ్యవసాయంలో నూతన పద్ధతితో అధిక దిగుబడి..

**రైతులతో వ్యవసాయ అధికారులు ముఖాముఖి..**
**రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..**
**ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు..**
**రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి**



**యాచారం,మార్చి07(సూర్యరేఖ)** తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగుపై పైలెట్ ప్రాజెక్టు కింద యాచారం మండలంలో గడ్డమల్లయ గూడ, చౌదర్పల్లి, మొండి గౌరెల్లి గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది.అందులో భాగంగా శుక్రవారం రైతు వేదికలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి హాజరయ్యారు. అనంతరం రైతుల కూరగాయలు,ఆకుకూరల సాగులో సమస్యలు, యాంత్రీకరణ,కోతుల నివారణ చర్యలు, ట్రాన్స్పోర్టేషన్,నూతన వంగడాలు,నారు,విత్తనాల లభ్యత, డ్రిప్,స్ప్రింక్లర్ సబ్సిడీలు,ఇంకా వెటబుల్స్ స్టోర్,కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్,గోదామ్స్ గురించి చర్చించడం జరిగింది.రైతులు అధికారులకు 15 రకాల సమస్యల గురించి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యవసాయం రంగంలో నూతన పద్ధతితో అధిక దిగుబడి రాబట్టవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా ఉద్యాన పంట సాగులో కేంద్ర బిందువుగా గుర్తించి ఆర్థిక అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని గుర్తు చేశారు.రైతులు తెలిపిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కచ్చితంగా పరిష్కారం చూస్తామని తెలిపారు.రైతులు పండించే పంటలను తరలించేందుకు కార్గో బస్సుల వలె ప్రభుత్వంతో మాట్లాడి రవాణా సదుపాయం కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. అధికారులు గ్రామాలకు వెళ్లి రైతులకు పంటలసాగుపై అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు రాములు నాయక్,సునీల్ కుమార్,గోపాల్ రెడ్డి,నరసింహారెడ్డి,వెంకన్న,భవాని కమిషన్ అధికారులు సంధ్యారాణి,నరసింహారావు సుజాత,మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,డైరెక్టర్ నరసింహ,ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి హరి వెంకట ప్రసాద్,తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో నరేందర్ రెడ్డి,ఏవో రవినాథ్,ఏఈఓ వసంత ,సంతోష్ కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తలాపున పారుతుంది గోదారి.. నీ సేను నీ సేలక ఎడారి...!





**-అడుగంటుతున్న భూగర్భ జలాలు.**
**-ఆందోళన చెందుతున్న రైతులు.**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 07(సూర్యరేఖ)** రోజురోజుకూ భూగర్భ జలాలు పడిపోతున్నాయి.దీంతో ఒక వైపు బోర్లు ఎత్తిపోతుండగా మరో వైపు బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయి.దీంతో సాగు కష్టాల్లో,ఆర్థిక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు.నిన్న మొన్నటి వరకు పెద్దపల్లి జిల్లాపై కుండగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన అన్నారం,సుందిళ్ల బ్యారేజీల్లో చుక్కనీరు లేకపోవడంతో బోర్లు,బావులు అడుగంటుతున్నాయి.దీంతో రైతులు తిరిగి బోర్లు వేసుకోవడం,బావులను పూడిక తీయడం లాంటి పనులను చేపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. తలాపున పారుతున్న గోదావరినీ సేను నీ సెలుక ఎడారి అని స్థానిక కవి రచయిత మల్లావజల సదాశివుడు మూడు దశాబ్దాల క్రితం తెలంగాణ సాగు నీటి కష్టాలను ఏకరువు పెట్టగా పదేళ్ల తర్వాత తిరిగి అదే పరిస్థితులు నెలకొనడంతో కాంగ్రెస్ పాలన వచ్చింది. కష్టాలను వెంట బెట్టుకొని వచ్చిందనే విధంగా పాలన సాగుతుండటంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతున్నది. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం,పాలకుర్తి,అంతర్గాం, ధర్మారం మండలాల్లో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. 2023 ఫిబ్రవరి నెలలో భూగర్భజలాలు 5.47 మీటర్ల లోతులో ఉండగా 2024 ఫిబ్రవరి మాసంలో 5.09 మీటర్ల లోతులో,2025 ఫిబ్రవరి మాసంలో 5.44మీటర్ల లోతులోకి పడిపోయాయి.బీఆర్ఎస్ పార్టీతో కక్షతో కాళేశ్వరంను పక్కన పెట్టి తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచుతున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో మోటార్లతో పని లేకుండానే కాలువల్లో సాగు నీరు పారిందని,కాళేశ్వరం గేట్లు ఎత్తడంతో బోర్లన్నీ ఎత్తిపోయి బోర్లల్లో కూడా చుక్క నీరు రావడం లేదని మూడేళ్ల దాకా ఇక సాగు అంతేనా..? అలాగైతే తాము ఎలా బ్రతుకుతామని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాహసిల్దార్ రజనీకుమారిని ఘనంగా సన్మానించిన మహిళలు



**రామాయంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రామాయంపేట మండలం కేంద్రంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి మహిళా ఉద్యోగులు అందరు కలిసి తహసిల్దార్ రజనీకుమారి ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా వివిధ రంగాల్లో మహిళామణులు సాధించిన విజయాలను గుర్తించి,రేపటి రోజున మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.తాను రామాయంపేట తహసిల్దారుగా 17 ఆగస్టు 2024న మొట్ట మొదటిసారిగా ఇక్కడ పదవి బాధ్యతలు చేపట్టినట్లు పేర్కొన్నారు.గత ఎనిమిది నెలలుగా తన కార్యాలయంలో 17 శాతం మహిళలు ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో మహిళలను చిన్న చూపు చూడకుండా పురుషులతో సమానంగా మహిళలను గౌరవించాలని తెలిపారు.ఎలాంటి అపోహలకు గురికా కుండా పురుషులు మహిళల పట్ల తన సహోదరిలుగా భావించి గుర్తించాలని పేర్కొన్నారు.ఆరోజు నా కుటుంబం ఒక మహిళ అని చిన్నచూపు చూడకుండా నా వెన్నంటి ఉండి శుక్రవారం వరకు ముందుకు నడిపిస్తేనే నేను ఒక బాధ్యత గల తహసిల్దార్ గా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తూ ప్రజలకు సేవ చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా నా తోటి మండల సిబ్బంది మహిళలు,ప్రజలకు అందించే సేవా కార్యక్రమాల్లో భాగంగా తనకు అన్ని విధాల కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు ఎలాంటి మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళలు మున్సిపాలిటీలో గ్రామాలల్లో అనారోగ్యాలకు గురికాకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ఒంటిపూట బడులు..



**రామయంపేట,మార్చి 07 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల15 నుంచి ఏప్రిల్ 23 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒంటిపూట తరగతి బడులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు.రామాయంపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా ఒంటిపూట బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు సమయానికి విద్యార్థులను పంపి చదువును కొనసాగించాలని సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మానవ సేవే మాధవ సేవా సంస్థ చైర్పర్సన్ ఏర్వ కుమారస్వామి..**



**రాజేంద్రనగర్,మార్చి 07** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవ సేవే మాధవ సేవా సంస్థ చైర్పర్సన్ ఏర్వ కుమారస్వామి తన నివాసంలో తన భార్య ఏర్వ కళ్యాణిని శుక్రవారం ఘనంగా సన్మానించారు.మైలార్దేవ్పల్లి డివిజన్లోని ఆదర్శకాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన కళ్యాణిని శాలువాతో సత్కరించారు. పూలమాల వేసి గౌరవాభిమానాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ..గృహిణిగా ఒక మహిళ సేవలు అమూల్యమైనవని, భార్యగా, తల్లిగా, చెల్లిగా,అక్కగా,పిన్నిగా,అత్తగా,వదినగా మహిళలు అనేక భూమికలు పోషిస్తూ కుటుంబానికి బలమైన అధారంగా నిలుస్తారని వ్యాఖ్యానించారు.మహిళల త్యాగం, ప్రేమ,సేవల ప్రాముఖ్యతను గుర్తిస్తూ తన జీవిత భాగస్వామిని ప్రత్యేకంగా సన్మానించినట్టు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇలాంటి ఆదర్శాలను ప్రోత్సహిస్తూ మహిళల గౌరవాన్ని పెంచే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళల సాధికారతకు మనందరం తోడుగా ఉండాలని తెలిపారు.

## స్వయం పరిపాలన దినోత్సవం..




**చేగుంట,మార్చి 07 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం ప్రాథమికోన్నత పాఠశాల చిన్నశివనూర్ లో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవం సంబరాలు అంబరాన్ని అంటినయ అన్నట్టుగా జరిగాయి.విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఉదయం నుండి తరగతులు నిర్వహించడం కన్నుల పండుగగా జరిగింది. హెచ్ఎంగా ఫర్హాన్ అలీ,ఉపాధ్యాయులుగా అంకిత్, శ్రావణ్, నరేందర్, కిరణ్, ఐశ్వర్య,పల్లవి వ్యవహారించారు.పాఠశాలలోని ఉపాధ్యాయులు రాములు,చక్రధర్,సుధాకర్,రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్,రాజు తరగతుల నిర్వహణ పర్యవేక్షించడం జరిగింది.తరగతి నిర్వహణ, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చక్కగా నిర్వహించిన వారికీ అలాగే ఉత్తమ ఉపాధ్యాయులుగా బోధించిన వారికి అవార్డులు ఇవ్వడం జరిగింది.

## జేత్రం తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేగుంట,మార్చి07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం జేత్రం తండాలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వారి ఆదేశాలతో రూ.10 లక్షల సీసీ రోడ్ పనిని చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల సురేష్,తండ నాయకులు హనుమంతు లక్ష్మణ్ రమేష్ టిక్య పాల్గొని ప్రారంభించారు.

## రూ.16 కోట్ల విలువైన..
## 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా!



బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని ఆంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ఫ్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కోనుగోలుచేసినట్లు తెలుస్తుంది. 18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ.6.35 కోట్లకు అమ్మింది. ఇక ఈ నాలుగు ఫ్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక ఆంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఈ భామ తెలుగు చిత్రంలో నటిస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఒడిషాలో జరుపుకుంటుంది.

# 'జాక్' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం 'జాక్ - కొంచెం క్రాక్'. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'పాబ్లో నెరుడా' అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అట్రాక్షన్‌గా నిలిచింది. బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా కుదిరింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# స్టేజ్ మీద హీరోయిన్ అసహనం




ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో 'దిల్ రుబా' ఒకటి. 'క' లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. 'అర్జున్ రెడ్డి'ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశానని రుక్సర్ తెలిపింది. 'దిల్ రుబా'లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.

### రెడ్ డ్రెస్‌లో శృతిహాసన్..
## ఈ బ్యూటీ అందాలకు ఫిదా అవ్వాల్సిందే!

అందాల ముద్దుగుమ్మ స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ. తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.





# రంగస్థలం జంట రిపీట్ ?

బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో సుకుమార్ తో ప్లాన్ చేసుకున్న ఆర్సి 17 పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం క్యాస్టింగ్ మీద దృష్టి పెట్టిన టీమ్ హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిమీద మల్లగుల్లాలు పడుతోందని సమాచారం. ఒక ఆప్షన్ గా సమంత పేరుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ ముగ్గురి కాంబోలో రంగస్థలం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో మళ్ళీ చెప్పనక్కర్లేదు. చిట్టిబాబు, రామలక్ష్మి కెమిస్ట్రీని క్లాసు మాస్ తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేశారు. ఆ మాటకొస్తే ఈ జంటను మరిపించే మేజిక్ మరో దర్శకుడు చరణ్ కు ఇవ్వలేదు. అందుకే సామ్ అయితే ఎలా ఉంటుందనే కోణంలో సుకుమార్ సీరియస్ గా ఆలోచిస్తున్నారట. కాకపోతే సినిమాలు చేయడం తగ్గించేసిన సమంత బ్రాండ్ ప్యాన్ ఇండియా స్థాయిలో ఏ మేరకు ఉపయోగపడుతుందనేది విశ్లేషించుకోవాలి. పుష్పలో ఐటెం సాంగ్, సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా పాపులారిటీ విషయంలో సామ్ ముందంజలోనే ఉంది కానీ ప్రస్తుతం కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒకవేళ నిజంగా సుకుమార్ అడిగితే మాత్రం నో అనకపోవచ్చు. ప్రస్తుతానికీ వార్త చక్కర్లయితే కొడుతోంది కాబట్టి సుకుమార్ మనసులో ఎవరున్నారో ఆయనగా చెబితే తప్ప ఇప్పట్లో బయటికి రాదు. మరో ఆప్షన్ గా రష్మిక మందన్నని చూస్తున్నారట కానీ ఎంతమేరకు నిజమవుతుందో చెప్పలేం. ఇప్పటికైతే సుకుమార్ తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,